రంపచోడవరం, నవంబరు 06: పోలవరం ప్రోజెక్టు ముంపు బాదిత కుటుంబాలకు ఆర్ & ఆర్ ప్యాకేజీ ద్వారా టార్గెట్ ప్రకారం గృహాలు కట్టని ఇంజనీరింగ్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింటు కలెక్టరు ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు.

మంగళవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో పోలవరం ప్రోజెక్టు ముంపునకు గురైన గ్రామాల ప్రజలకు ఆర్ & ఆర్ ప్యాకేజీ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో జాయింటు కలెక్టరు, రంపచోడవరం సబ్ కలెక్టరు డా. వి.వినోద్ కుమార్, చింతూరు ఐటిడిఏ ప్రోజెక్టు అధికారి అభిషేక్ కిషోర్ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింటు కలెక్టరు మల్లిఖార్జున మాట్లాడుతూ ముసళ్ళకుంట గ్రామంలో ముందుగా వంద గృహాలు నిర్మించాలన్నారు. ఈ కాలనీలో జంగిల్ క్లియరెన్సుకు జెసిబిల ద్వారా క్లియరెన్సు చేయాలని అన్నారు. ప్రతీ కాలనీలో టైం ప్రకారం గృహాలు పూర్తిచేయాలని లేని పక్షంలో అధికారులపై చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. పోతవరం గ్రామంలో 56గృహాల గురించి ఏవిధంగా పనిజరుగుతుందని కంబలంపాలెం 74గృహాలు, నేలదోనెలపాలెం 370గృహాలు, పెదబీంపల్లి 235గృహాలు, కాపవరం 83గృహాల పనులపై ఆరా తీసారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు ఏమైనా ఇబ్బంది ఉంటే మాదృష్టికి తీసుకురావాలన్నారు. దేవీపట్నం తహశీల్దారు ఆర్ & ఆర్ గృహాల పనులపై ప్రతీరోజు పర్యటించి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్లకు వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. వచ్చే శుక్రవారంలో నాటికి ఎన్నిపనులు ప్రారంబించింది తెలియజేయాలన్నారు. ఇందుకూరుపేటలో నిర్మిస్తున్న 302గృహాల గురించి ఆరాతీసారు. పోలవరం ప్రోజెక్టు ముంపు బాదిత కుటుంబాలకు ఆర్ & ఆర్ ప్యాకేజీ ద్వారా లాండ్ టు లాండ్ ఏర్పాటు చేయుటకు ఈ నెల 17 నాటికి పట్టాలు సిద్దంచేయాలని దేవీపట్నం తహశీల్దారును జాయింటు కలెక్టరు ఆదేశించారు. డిశంబరు 26న భూములు కోల్పోయిన వారికి పట్టాలు ఇవ్వడానికి ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతుందన్నారు. రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ పరిదిలోని రైతులకు హార్టీకల్చర్, అగ్రికల్చర్ ప్లాన్లు సిద్ధం చేయాలన్నారు. ఈ ఆర్ & ఆర్ కాలనీలకు పర్యవేక్షణ కొరకు ఒక కమిటీని ఏర్పాటు చేసి ఈ కాలనీలో ఏర్పాటు చేసిన గృహాలను కమిటీ సభ్యులు ఆ గ్రామానికి వెళ్ళి వారితో చర్చించి ప్రతీ ఇంటిని కొలతలు పెంచడం జరిగిందని అందుకు అందరు గ్రహించేందుకు లబ్దిదారులను తీసుకురావడానికి కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ గృహము క్వాలిటీతో నిర్మించాలని అధికారులు, కాంట్రాక్టర్లను జాయింటు కలెక్టరు ఆదేశించారు. అసైన్మెంటు భూములకు సంబందించిన డబ్బులు ఇంకెంతమందికి ఇవ్వాలని ఆరాతీశారు. ఈ ఆర్ & ఆర్ ప్యాకేజీలో నిర్మించే గృహాలు త్వరగా పూర్తిచేసేందుకు రాత్రి సమయంలో కూడా కూలీలు, మిషనరీలుతో కూడా పనులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎసైన్మెంటుకు సంబందించిన వివరాలు సమర్పించాలని ఎస్డిసిని ఆదేశించారు. ఈ ఆర్ & ఆర్ కాలనీలకు సంబందించిన ప్లాట్ లలో లబ్దిదారుడు గుర్తించే విధంగా ఒక స్టిక్కరు గానీ, ఒక నెంబరు గానీ పొందుపరచాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఆర్ & ఆర్ కాలనీల సందర్శనార్ధం ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి వర్యులు రావడం జరుగుతుందన్నారు. గిరిజనేతరులకు కృష్ణునిపాలెంలో 1067గృహాలు వెంటనే పనులు ప్రారంబించాలని అన్నారు. కృష్ణునిపాలెంలో ముందుగా ఒక మోడల్ గృహం కట్టాలన్నారు. ముంపు బాదితులకు వారు కోరుకున్న చోటే గృహాలు కట్టడం జరుగుతుందన్నారు. ముంపునకు గురైన వారికి పూర్తిగా ఎంక్వైరీ చేసి వారి అర్హతలను బట్టి ఆర్ & ఆర్ ప్యాకేజీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం తుని, రాజమండ్రి, పోలవరం ప్రోజెక్టు సంబందించిన ఆర్ & ఆర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించడం జరిగింది. ఈ ఆర్ & ఆర్ ప్యాకేజీ లిస్టులో అర్హులై ఉండి ఆ గ్రామంలో రిజిష్ట్రేషన్ చేసుకోని ఎడల సంబందిత అధికారుల దగ్గరకు వెళ్ళి సంప్రదించాలన్నారు. అనంతరం మడిపల్లి, పెనికిలపాడు, ముంపు గ్రామాలకు సంబందించిన 129 గృహాలు పెదబీరంపల్లి-2, గంగంపాలెం, గానుగులగొంది, తొయ్యేరు, మూలపాడు గ్రామాలకు సంబందించిన కాలనీలకు, ముసళ్ళకుంట, సీతారం-88 గ్రామస్తులకు పోతవరం గ్రామాలలో నిర్మిస్తున్న గృహాల పనులకు జాయింటు కలెక్టరు, సబ్ కలెక్టరు కలిసి సందర్శించారు.

ఈ సమావేశంలో ఎస్డిసి, ఎల్.ఎం.సి-1, బి.ఎస్.ఎస్.రెడ్డి, పంచాయతీరాజ్ సుపరెండెంటు ఇంజనీరు నాగరాజు, ఈఈలు పికె నాగేశ్వరరావు, రవిశంకర్, సత్యనారాయణ, పివిరావు, తహశీల్దారు సత్యనారాయణ, డిఈలు యోనాతస్, సాయివెంకటలక్ష్మి, మురళికృష్ణ, డిటి ఆర్.వెంకటేశ్వరరావు, కాంట్రాక్టర్లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

<u>ఫొటోలు :</u> సమావేశంలో మాట్లాడుతున్న జె.సి, దేవీపట్నం మండలం వివిధ ఆర్&ఆర్ పనులు సందర్శిస్తున్న జె.సి, రంపచోడవరం సబ్ కలెక్టరు.